

సమావేశంలో మాట్లాడుతున్న కాసాని జ్ఞానేశ్వర్. చిత్రంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే వివేకానంద



వివేకానంద్ సమక్షంలో చేరిన బీఎస్పీ నేతలు



మహిళకు నమస్కరించి ఓటు వేయాలని అభ్యర్థిస్తూ...



వివేకానంద్‌కు మద్దతు తెలుపుతున్న టైలరింగ్ వర్కర్స్ యూనియన్ సభ్యులు

ప్రతిపక్షాల మాటలు విని ఆగం కావద్దు

కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి కేపీ వివేకానంద్

కుత్బుల్లాపూర్: నియోజకవర్గాన్ని తొమ్మిదిన్నర ఏళ్ల కాలంలోనే ఎంతో అభివృద్ధి చేశామని.. భవిష్యత్‌లో మరింత అభివృద్ధి చేస్తామని.. ప్రతిపక్షాల మాటలు విని ఆగం కావద్దని ఎమ్మెల్యే. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కేపీ వివేకానంద్ అన్నారు. వివిధ ప్రంతాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో ఆయన ప్రసంగించారు.

◆ చింతల్‌లోని పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఎస్పీ ఇంచార్జ్ సీవీ రత్నం, పార్టీ కార్యవర్గ సభ్యుడు, జీడిమెట్ల గ్రామ అధ్యక్షులు వనం రాజు, ఉపాధ్యక్షులు అజ్మీర జగన్ నాయక్, ప్రధాన కార్యదర్శి సీహెచ్. వీరేంద్రాచారి, కోశాధికారి మనోజ్ కుమార్‌లో పాటు కార్యవర్గ సభ్యులు ఆ పార్టీకి రాజీనామా చేసి ఎంఎస్‌వాసు ఆధ్వర్యంలో వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

◆ గాజుల రామారం డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రషీద్ బేగ్ ఆధ్వర్యంలో గౌస్-ఏ-అజం సోషల్-వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు రియాజుద్దీన్ ఖాన్, ముఖ్య సలహాదారులు సమీవుద్దీన్ సూరి, రుస్తుం అలీలతో పాటు కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.



గాజులరామారం డివిజన్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేకానంద్

◆ సూరారం డివిజన్ పరిధి న్యూషాపూర్‌నగర్‌లో కాపు సంఘం ఆధ్వర్యంలో వంశీ వారి మిత్రబృందం దాదాపు వెయ్యి మంది ఎమ్మెల్యే వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

◆ సూరారం డివిజన్ కట్ట మైసమ్మ సమీపంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా టైలరింగ్ వర్కర్స్ యూనియన్ సభ్యులు వివేకానంద్‌కు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సభ్యులు సాంబ శివరావు, బి. శ్రీనివాస్, టి. శ్రీనివాస్, షంషీర్ భాష ఉన్నారు.

◆ కుత్బుల్లాపూర్ డివిజన్ సిల్వర్ స్ప్రింగ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే వివేకానంద్ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు.

◆ గాజుల రామారం డివిజన్ వీనస్ ఎన్‌క్లేవ్‌లో సదాశివరెడ్డి అతని మిత్ర బృందం వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. దీన్ దయాల్, విజయలక్ష్మి దేవి, రాహుల్, కస్తూరి బాలరాజ్, కమలాకర్, నవాబ్, తెలంగాణ సాయి ఉన్నారు.

◆ వివికే ఇండస్ట్రీయల్ అసోసియేషన్ సభ్యులు వివేకానంద్ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తు ఏకగ్రీవ తీర్మానం చేయగా కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, పుప్పాల భాస్కర్, సిద్దిఖ్, ఎంఎస్ వాసు, వారాల వినోద్ పాల్గొన్నారు.

◆ బహదూర్‌పల్లిలోని మేకల వెంకటేశం ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ సన్మాన సభ కార్యక్రమానికి ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే వివేకానంద్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి చిరంగి వెంకటేశం ముదిరాజ్, మున్సిపల్ చైర్మన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే వివేకానంద్‌ను బలపరుస్తు తీర్మానం చేస్తున్న వీనస్ ఎన్‌క్లేవ్ సంక్షేమ సంగం



మద్దతు తెలుపుతున్న వీబీకే ఇండస్ట్రియల్ అసోసియేషన్ సభ్యులు

వారం రోజులుగా చిమ్మచీకటలోనే..

వీధి దీపాలకు మరమ్మతులు చేయాలని డిమాండ్

రంగారెడ్డినగర్: సర్కిల్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆ గల్లీ వాసులు చీకట్లో మగ్గాల్సి వస్తోంది.. రంగారెడ్డినగర్ డివిజన్ పరిది ఆదర్శనగర్‌లోని ఇంటి నం.12 నుంచి 124 వరకు గల్లీలో వీధ దీపాలు వెలగక పోవడంతో గత వారం రోజులుగా స్థానికులు చిమ్మచీకటిలోనే ఉంటున్నారు. దీంతో మహిళలు, వృద్ధులు బయటకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇంటి పన్నులను ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్న అధికారులు స్ట్రీట్‌లైట్ల విషయంలో ఎందుకు పట్టించుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు మొద్దునిద్ర వీడి వీధి దీపాలకు మరమ్మతులు నిర్వహించి రాత్రివేళల్లో వెలుగులు నింపాలని కోరుతున్నారు.



ఆదర్శన్‌నగర్ గల్లీలో అలుముకున్న చీకటి

భక్తిశ్రద్ధలతో కార్తీకమాస పూజలు

సూరారంలోని ఉమామహేశ్వర ఆలయంలో కార్తీకమాస మొదటి సోమవారాన్ని పురస్కరించుకొని విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన శతకలశ అభిషేకంలో ఆలయ ధర్మకర్త ముద్దాపురం మదన్‌గౌడ్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుంచి నిర్వహించిన పూజల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.





నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

కుత్బుల్లాపూర్: కొంపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో ఫీడర్ల మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు నేపథ్యంలో మంగళవారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నారు. పోచమ్మగడ్డ, సాయికృప అపార్ట్‌మెంట్స్, ధోలారిధని, కొంపల్లి శ్మశానగడ్డ, హార్లిక్స్ స్ట్రీట్, సంగంరెడ్డి కాంప్లెక్స్, శ్రీకాంత్ నర్సరీ, వెంకట్‌రెడ్డి భారత్ పెట్రోల్‌బంక్ లైన్, ఎస్ఎన్ఆర్, చంద్రారెడ్డి ఫంక్షన్‌హాల్స్, అపర్ణ పామ్ గ్రోవ్, వెంకటేశ్వరకాలనీ, దేవేందర్‌కాలనీ, మికాసా స్టెర్లింగ్, అమర్ రోడ్డు ప్రాంతాల్లో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

వికాస్ ఫీడర్ పరిధిలో...

నిజాంపేట్: విద్యుత్ ఫీడర్ లైన్ల మరమ్మతు పనుల నేపథ్యంలో మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని బాచుపల్లి ఏఈ శాంతకుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. 11కేవీ వికాస్ ఫీడర్ పరిధిలోని తెలంగాణ ఇంజినీర్స్ బిల్డింగ్, ఎన్‌జేఆర్ కన్‌స్ట్రక్షన్స్, టెక్నో పోలీస్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు ఉండదన్నారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

కుత్బుల్లాపూర్: కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణజిల్లా మల్లేశ్వరం నిడమోలు గ్రామానికి చెందిన శివశంకర్‌బాబు(30), సుకన్యలు భార్యాభర్తలు. ఇటీవల భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతూ వస్తున్నాయి. ఈ క్రమంలో సోమవారం ఎవరూ లేని సమంలో ఇంట్లో ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకుని శివశంకర్‌బాబు ఆత్మహత్య చేసుకున్నాడు. అతని బంధువు సుబ్రహ్మణ్యరావు తలుపులు తట్టగా ఎంతకీ తీయకపోవడంతో చుట్టు పక్కల వారి సహాయంలో లోనికి వెళ్లి చూడగా అప్పటికే మృతి చెందాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కూలిన హైట్ గేజ్.. రాకపోకలకు అంతరాయం

శేరిలింగంపల్లి: లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద నున్న హైట్ గేజ్ ఆదివారం రాత్రి కూలిపోయింది. భారీ వాహనం హైట్ గేజ్‌ను ఢీకొనడంతో కిందపడి ట్రాఫిక్ స్తంభించింది. 45 నిమిషాల పాటు రాకపోకలు ఆగిపోయాయి. ట్రాఫిక్ పోలీసులు తిరిగి హైట్ గేజ్‌ను ఏర్పాటు చేసి రాకపోకలు సాగేలా చూశారు.

65 కేజీల గంజాయి సీజ్.. ఒకరి అరెస్ట్

హఫీజ్‌పేట్: శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో లింగంపల్లి దూబే కాలనీ వద్ద ఓ వ్యక్తి నుంచి 65 కేజీల గంజాయి పట్టుకున్నామని శంషాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ సత్యనారాయణ పేర్కొన్నారు. సోమవారం శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహారాష్ట్ర అహ్మద్‌నగర్‌కు చెందిన సురజ్ నవరత్ర (23) ఒరిస్సా రాష్ట్రం మల్కాన్‌గిరి నుంచి ముంబాయికి వెళ్ళే కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో గంజాయి తరలిస్తున్నాడు. ఈ క్రమంలో లింగంపల్లి రైల్వే స్టేషన్‌లో దిగి పరిసర ప్రాంతాలలో విక్రయించడానికి తరలిస్తున్న నేపథ్యంలో ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్ గౌడ్, పోలీస్ సిబ్బంది గమనించారు. పెద్ద బస్తాలతో నిల్చుని ఉండడంతో అనుమానం వచ్చి తనిఖీ చేయగా 65 కేజీల గంజాయి ప్యాకెట్లు కనబడ్డాయి. అతనిని స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసుకున్నారు. ఇప్పటి వరకు శేరిలింగంపల్లి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 198 కేజీల గంజాయి సీజ్ చేశామన్నారు. సమావేశంలో ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్ గౌడ్, ఎస్ఐలు వీరబాబు, శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారాన్ని డయల్ 100 ద్వారా లేదా సైబరాబాద్ వాట్సాప్ నంబర్ 9490617444కు సమాచారం ఇవ్వాలి. సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు.





బాచుపల్లిలో బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్‌కు మద్దతుగా జరిగిన ప్రచారంలో మాట్లాడుతున్న బీజేపీ సీనియర్ నేత మురళీధర్‌రావు. పెద్ద ఎత్తున హాజరైన జనం

అభివృద్ధి కావాలంటే.. బీజేపీ రావాలంతే.!

బీజేపీ సీనియర్ నేత మురళీధర్‌రావు ● కూన శ్రీశైలంగౌడ్‌కు మద్దతుగా ప్రచారం



ఛట్ పూజ మహోత్సవంలో పాల్గొని ఉత్తర భారతీయులతో కలిసి పూజలు చేస్తున్న కూన శ్రీశైలంగౌడ్

కుత్బుల్లాపూర్: కుటుంబ పాలన అంతం బీజేపీతో సాధ్యమని.. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచడమే ధ్యేమంగా పని చేస్తున్నామని బీజేపీ సీనియర్ నాయకుడు మురళీధర్‌రావు అన్నారు. సోమవారం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లిలోని నందనవనం కాలనీలో బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్‌తో కలిసి మురళీధర్‌రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ అప్పుల పాలైందన్నారు. ప్రాజెక్టుల పేరుతో రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసిన కేసీఆర్ లక్షలాది కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. నియోజకవర్గ అభివృద్ధి కావాలంటే బీజేపీ రావాలంతేనని అన్నారు. కుత్బుల్లాపూర్ ప్రాంత అభివృద్ధిని ఆకాంక్షించే, ప్రజలకు అందుబాటులో ఉండే శ్రీశైలంగౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎస్.మల్లారెడ్డి, చికోటి ప్రవీణ్, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

◆ మల్లంపేట్‌లో నిర్వహించిన ర్యాలీలో బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్‌కు మద్దతుగా పెద్ద సంఖ్యలో ప్రజలు తరలి వచ్చారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కమలం గుర్తుపై ఓటేసి తను ఆశీర్వదించాలని శ్రీశైలగౌడ్ కోరారు.

◆ దుండిగల్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు లది పీర్ల సుధాకర్ తన అనుచరులతో కలిసి బీజేపీలో చేరగా వారికి కూన శ్రీశైలంగౌడ్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కేంద్ర పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అన్నారు.

◆ జీడిమెట్ల ఫాక్స్ సాగర్ వద్ద ఉత్తర భారతీయులు నిర్వహించిన ఛత్ పూజా మహోత్సవంలో మురళీధర్‌రావుతో కలిసి శ్రీశైలంగౌడ్ పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేసి పూజలు నిర్వహించారు.

◆ జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి శివనగర్, షిరిడీ హిల్స్, కూన మహాలక్ష్మినగర్, రాజీవ్ గృహకల్పలలో శ్రీశైలంగౌడ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పేదలకు ఇళ్లు, రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు.



జగద్గిరిగుట్ట ప్రచారంలో ..



షాపూర్‌నగర్‌లో దుకాణ యజమానిని కమలం గుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తూ..



దుండిగల్‌లో జరిగిన ప్రచారంలో పాల్గొన్న చికోటి శ్రీనివాస్, కూన శ్రీశైలంగౌడ్



పార్టీలో చేరిన సుధాకర్‌కు బీజేపీ జెండాను కప్పుతున్న కూన శ్రీశైలంగౌడ్

ఆరు గ్యారంటీలకు విశేష స్పందన

కుత్బుల్లాపూర్ అభ్యర్థి కొలన్ హన్మంతరెడ్డి ● నియోజకవర్గంలో జోరుగా ప్రచారం

నిజాంపేట్: కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని.. తెలంగాణలో సామాజిక అభివృద్ధికి తమ పార్టీ కట్టుబడి ఉందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కొలన్ హన్మంతరెడ్డి అన్నారు. సోమవారం హన్మంతరెడ్డి నియోజకవర్గ పరిధిలోని దుండిగల్, నిజాంపేట్‌లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే యువతకు 2 లక్షల పైచీలుకు ఉద్యోగాలు, మహిళలకు ఇళ్లు నిర్మించుకునేందుకు రూ.5లక్షల ఆర్థిక సహాయం, రూ.500 లకే గ్యాస్ సిలిండర్లను అందిస్తామన్నారు. చేయి గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

◆ ప్రిస్టిన్ ప్లేస్, రాంకీ-1 అపార్ట్‌మెంట్ల వాసులతో హన్మంతరెడ్డి కుమారుడు వెంకట్రామ్‌రెడ్డి సమావేశమై ఎన్నికల్లో తన తండ్రిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు సొంటి రెడ్డి పున్నారెడ్డి, జోష్నా శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

◆ గాజులరామారం డివిజన్ చంద్రగిరి నగర్‌కు చెందిన అజాం ఆధ్వర్యంలో రహ్మద్, ఇమ్రాన్, జమీర్, షబ్బీర్, అలీ, ఉస్మాన్, మునీర్, చోటు, ఇస్మాయిల్, షఫీ, శంషీర్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరగా హన్మంతరెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పారు.

◆ రంగారెడ్డినగర్ డివిజన్ వెంకట్రామిరెడ్డినగర్‌కు చెందిన మెయిన్ ఆధ్వర్యంలో యూసుఫ్ భాయ్, మహమ్మద్ లడ్డు, సద్దాం, రషీన్, అమీర్, అమన్‌తో పాటు భారీ సంఖ్యలో యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.



వెంకట్రామిరెడ్డినగర్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న కొలన్ హన్మంతరెడ్డి



ప్రిస్టిన్‌ప్లేస్ అపార్ట్‌మెంట్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కొలన్ హన్మంతరెడ్డి కుమారుడు వెంకట్రాంరెడ్డి

◆ గాజులరామారం చంద్రగిరి నగర్‌కు చెందిన శివ కుమార్ ఆధ్వర్యంలో రవికాంత్, నాగభూషణం, లక్ష్మణ్, శైలు, శ్రీకాంత్, నాగరాజు, రాహుల్, లక్ష్మీ, నర్సమ్మ, ఈశ్వరమ్మ, శోభ, రమ, జయా, శీలా, సులోచన, మల్లమ్మ, ఉమ తదితరులు హన్మంతరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు.

◆ కొలన్ హన్మంతరెడ్డికి మద్దతుగా నిజాంపేట్ కార్పొరేషన్ బాలాజీ హిల్స్‌లో సీనియర్ నాయకుడు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తల ఆత్మీయ సమావేశం జరిగింది.

◆ ఈ సందర్భంగా హన్మంతరెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ విజయానికి మరో పది రోజుల పాటు కార్యకర్తలు అవిశ్రాతంగా పని చేయాలన్నారు. కష్టపడి పని చేసిన వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందన్నారు. అనంతరం ఇందిరమ్మ కాలనీ ఫేజ్-1లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం దేవదాస్, దినేష్, ఉమేష్, సీమాన్, సంతోష్ తో పాటు పలువురు కాలనీవాసులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జూలకంటి లక్ష్మారెడ్డి, ఇంద్ర, మధుసూదన్‌రెడ్డి, శ్రీశైలంయాదవ్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.





చంద్రగిరినగర్‌కు చెందిన శివకుమార్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువాలు కప్పిన కొలన్ హన్మంతరెడ్డి



నిజాంపేట్ ఇందిరమ్మ కాలనీలో జరిగిన పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో కొలన్ శ్రీనివాస్‌రెడ్డి



కొలన్ హన్మంత్‌రెడ్డి మద్దతుగా సమావేశమైన నిజాంపేట్ టీటీడీపీ నాయకులు, కమ్మ సంఘం నాయకులు